
సాహసం
సాయరాడింభకా!
చందు సాంబాబు
పాలకోడేటి సత్యనారాయణా రావు

**ఈసారి రాజకుమారి ఎదురింటి మేడఎక్కింది కూడా బ్రహ్మచారి. అరిపై మెట్లు తర్వాత బ్రహ్మచారిని దూకు అంది. దూకేసాడు. రాజకుమారి భయంగా కిందకు చూసింది...**

పంజరంలోంచి చిలక బయటకొచ్చింది తల ఎత్తి అటూ ఇటూ చూసిన చిలకకు, ఎదురుగా బిక్క మొహం వేసుకొని కూర్చున్న బ్రహ్మచారి కనపడ్డాడు.

బ్రహ్మచారి ముఖంలో ఆందోళన- చిలక ఏం చెప్తుందోనని !

చిలక హుందాగా అడుగులో అడుగు వేసుకొంటూ ముందున్న చీట్ల కట్టకేసి నడిచింది ఎర్రని ముక్కుతో ఆ ఆకుపచ్చని చిలక- నల్లగా మాసిపోయినట్లున్న చీట్లకట్టలోంచి ఒక్కొక్కటీ తీసి, ఏదో ఆలోచించినట్లుగా క్షణం ఆగి, మళ్ళీపారేసి, మళ్ళీ ఇంకోటి తీస్తోంది.

"తీసింది" అన్నాడు బ్రహ్మచారి హుషారుగా, చిలక ఒక నల్లని కవరును పట్టుకోగానే

కోయదొర నవ్వాడు. "కాదుదొరా, కాదు!"

బ్రహ్మచారి ఆశ్చర్యంగా "ఇది కాదా?" అనడిగాడు,

"తాళమంటిని కదా ."

–అన్నట్లుగానే చిలక ఆకవరును కిందపారేసింది. మరో రెండు కవర్లను తీసి ఆఖరికి ఇంకోటి తీసుకొచ్చి కోయదొర చేతిలో పెట్టింది.

కవరును అటూ ఇటూ తిప్పి చూశాడు కోయదొర- దాని మీద పాతాళభైరవి బొమ్మ ఉంది.

కవరు విప్పకుండానే అన్నాడు కోయదొర- "కడగండ్లలో ఉన్నావు కూనా !"

బ్రహ్మచారికి బాధకలిగింది–తన్ను 'కూనా!' అని దొర సంబోధించినందుకు. అయినా ఏమీ అనలేదు.

"పాతాళభైరవి వచ్చింది. సాహసం సెయ్యాల కూనా !" అన్నాడు కోయదొర కవరులోకి తొంగి చూస్తూ.

బ్రహ్మచారికి ఏమీ అర్థం కాలేదు. ఆ కవరులోకి తొంగిచూశాడు. లోపల ఇంకో కవరు ఉన్నట్లుంది. ఆ కవర్లో ఇంకో కవరు ఆ ఇంకో కవర్లో ఇంకోకవరు- తన భవిష్యత్తుకు ? ఎక్కడ అద్యం ?–

కోయదొర రెండో కవరు తీస్తూ ఆగాడు. 'సాహసం సెయ్యాల కూనా ! కడగండ్లలో ఉన్నావు ."

"అవును- ఏంచెయ్యాలి ?" అనడిగాడు కోయదొరను బ్రహ్మచారి.

"సాహసం !- పర్వెక్కడుంది ?" అన్నాడు కోయదొర.

పర్సుతీసి ఏం సాహసం చెయ్యాలా అనే సందేహంలో పడ్డాడు బ్రహ్మచారి.

"సందేహం వద్దు. సాహసం సాయరా సంభకా రాకుమారి లభిస్తుంది ! పాతాళ భైరవి అన !"

బ్రహ్మచారి సంతోషపడ్డాడు. రాజకుమారి లభిస్తుందట ! పైగా పాతాళ భైరవి అనట ! పర్సుతీసాడు.

కోయదొర పర్సును పక్కన పెడుతూ అన్నాడు- "కూన అమ్మ నా- నీది దొడ్డ మనసు. కోరిన కోర్కెలు తీరే సమయం రానే వచ్చింది. కానీ సాహసం సాయవలె అద్భుతమైన అవకాశం లభిస్తుంది. రాకుమారి నీఇంట నిలుస్తుంది- సాహసం సాయవలె సందేహమే వద్దు !"

–బ్రహ్మచారికి మరింత సంతోషం కలిగింది కోయదొర ఎంతైనా కోయదొరే ! లేకపోతే అంత ఖచ్చితంగా ఎలా చెప్తాడు- రాకుమారి లభిస్తుందని !

పర్సు సంగతి మర్చిపోయాడు. నిలబడ్డాడు రాకుమారి లభిస్తోంటే ఎంత సాహసమైనా చేస్తారు

"సాహసం సాయవలె !—" అన్న ఒక్క వాక్యమే అతన్ని ఉసిగొల్పుతోంది.

బ్రహ్మచారి లేచాడు. రాజకుమారి ఉండే దిక్కుకు కదిలాడు కోయదొర పర్సు తీసి డబ్బులెక్క పెట్టుకొని పంతృప్తితో చిలకకు మరో జాంపండు ముక్క పెటాడు.

వేగంగా నడుస్తున్న బ్రహ్మచారికి చిలక అరుపులు వినబడ్డంలేదు అతని చెవుల్లో ఒకటే ఉపదేశ వాక్యం- "సాహసం సాయరాడింభకా" అనేది.

* * *

రాజకుమారి ఇల్లు నౌబత్‌పహాడ్‌కు వెళ్ళే దారిలో రెండో మలుపు మొదట్లో ఉంది ఎత్తైన ఉన్నమేడ ప్రదేశంలో కాబట్టి ఆ మేడఎక్కితే చుట్టు పక్కల ఇళ్లు అగ్గిపెట్టెల్లాగా, గుడిసెలన్నీ షల్లమచ్చల్లాగ కనిపిస్తాయి. మనుషుల సంగతి సరేసరి- పురుగుల్లాగ కనిపిస్తారు.

రాకుమారి అందుకే మేడ ఎక్కదు. అక్కణ్ణించి చూస్తే ఊరు అందంగా కనిపిస్తుందే కానీ మేడిపండులోపల పురుగుల్లాగ బిలబిలమంటూ తిరిగే జనాన్ని చూడటం రాజకుమారికి నచ్చదు. డ్రాయింగ్ రూమ్‌లో కూర్చుని ఏసికార్ కేసునో వింటూ ఉంటుంది లేకపోతే ఈజిల్ చేత బట్టుకొని రంగుల్ని కాగితంమీద అద్దుతూ ఉంటుంది.

రాజకుమారి కాస్ట్లీ మనిషి. ఆమెకున్నవన్నీ కాస్ట్లీ అలవాట్లే కానీ....

బ్రహ్మచారి వెళ్ళేసరికి రాజకుమారి ఉస్తాద్ బిస్మిల్లాఖాన్ షెహనాయ్ వింటోంది. అంత పెద్ద డ్రాయింగ్ రూంలో వాద్యం మతిమెత్తగా వినిపిస్తూ మత్తును కలుగ జేస్తోంది.

బ్రహ్మచారిని చూడగానే షెహనాయ్‌ని ఆపింది- అతనొచ్చాడు కదాని అతను తన పాట మొదలు పెట్టాడు.

"డియర్ ...."

"ఊ —" అంది రాజకుమారి. ఆమెకు ఇంకా సితారో షెహనాయో వింటునట్లే ఉంది. చెవుల్లో సోకే బ్రహ్మచారి పిలుపు ఆమె మనసు తలుపుల్ని ఇంకా తెరవలేదు.

"నీకోసం ఎంత పరిగెటానో తెలుసా ?" అన్నాడు బ్రహ్మచారి.

"ఎంత ?" అనడిగింది రాజకుమారి నవ్వుతూ

"అబ్బ .. ఆయాసం .... కొండఎక్కి రావటం ఓ ఎత్తు- మీ ఇంటి మెట్లు ఎక్కటం మరో ఎత్తు !.... అబ్బా !...."

"పోనీ తాగుతావా ?" అంటూ ఫ్రిజ్ తెరిచి గ్లాస్‌లోకి జిన్ పోసి అందించింది.

"నో .... నేనెప్పుడైనా తాగానా ?" అన్నాడు బ్రహ్మచారి. "ఇది వద్దు కానీ .... దాహంగా ఉంది-మంచినీళ్ళు ఇస్తే .... పోనీ ఎపాలైనా సరే" –అన్నాడు .. మళ్ళీ బ్రహ్మచారి.

"ష్యూర్—ష్యూర్ ... "అన్నాక రాజకుమారి గట్టిగా కేకేసింది. "ఒరే సన్నాసీ ...."

సన్నాసి వచ్చాడు—ఏం ఆజ్ఞ అన్నట్లు చేతులు కట్టుకొని నిలబడ్డాడు !

ఏదో గుర్తు తెచ్చుకొంటూ అంది రాజకుమారి "- చూడిరా ఇందాకకిషణ్ణి హాస్పిటల్‌కు తీసుకెళ్లావా , ఏమన్నాడ్రా డాకర్ ?'

"అమ్మా–ఈరోజు పాలు ఇవ్వద్దన్నారమ్మా

అయవిచ్చిన మందే మూడు పూటలు పట్టించ మన్నారు!"

"అంటే పాలు అలాగే ఉన్నాయన్న మాట! సరే, కొంచం వేడిచేసి వ(స్త్రా వాటిస్— గాజు గ్లాసులో బ్రహ్మం తాగుతాట!"

బ్రహ్మచారికి తల తిరిగిపోయింది. కిష్టడి పాలు తనకా? కిష్టడి అసలు పేరు కిట్టెన్. అసలది కిటెన్ కాదు, క్యాటే! అదే సి. ఏ. టి. క్యాట్—అది తాగకూడదన్న పాలు తనకు!—

అయినా కోయదొర ఏమన్నాడు!— సాహసం....! సాహసమే చేయదల్చుకొన్న తనకు సహనం తప్పనిసరి.

వన్నాసి తెచ్చిన పాలు బ్రహ్మచారి రెండు గుటకల్లో తాగేసాడు. పిల్లిపాల మహత్యమో ఏమో గొప్పధైర్యం వచ్చేసింది బ్రహ్మచారికి— ఎంతైనా పిల్లి బ్రదరేకదా పులికూడాను!!

—వెంటనే ఉపోద్ఘాతం లేకుండానేవిషయం లోకి వచ్చేశారు—"సరే ఏం చేసావ్?" అనడిగాడు.

రాజకుమారి నవ్వేసింది — "ఏ విషయం?"

"అదే. మన పెళ్ళి విషయం!"

"ఆలోచిద్దాం అన్నాకదా?"

"నేను ఆలోచించేశాను ఇక నీదే ఆలస్యం!"

—రాజకుమారి క్షణం ఆలోచించినటు నటించి అంది— "నేను నిర్ణయించుకొన్నాను."

"ఏమని?"

"బ్రహ్మం—నీకు తెలుసుగదా నా సంగతి నాకు జేమ్స్‌బాండ్ సినిమాలంటే ఎంతో ఇష్టం! సీన్ కానరీనో రోగర్ మూరునో—వాళ్ళెవ్వరూ కాకపోతే కనీసం మన విగ్గు కృష్ణణ్ణి అయినా పెళ్లాడదామనుకొన్నాకదా నేను! ఎందు కంటావ్?"

"అవును—నాకు తెలుసు — తెలుసును కను కనే జేమ్స్‌బాండ్ సినిమాకు ఆ(వ్రో)జులకు వరుసగా అన్ని షోలకూ టిక్కెట్లు తెచ్చాను!"

"ఊ. అదికాదు బ్రహ్మం!— నాకు జేమ్స్ బాండ్ అంటే ఎంత ఇష్టమో నీకో తెలుసు గదా!"

"తెలుసు—తెలుసు. నన్ను పెళ్ళిచేసుకో — నేనూ జేమ్స్‌బాండ్ కు ఏమీ తీసిపోను!"

"అది తేలటం ఎలాగ?"

"రాకుమారీ—నువ్వు ఏం చెయ్యమంటావో చెప్పు, చేసి చూపిస్తాను. నువ్వు కోరుకొనేవన్నీ నాలో ఉన్నాయని నిరూపించుకొంటాను!"

రాకుమారి నవ్వింది—"ఏదైనా సరేనా?"

"ఆ ఏదైనా సరే!...."

"నిజం?—"

"ఊ—ఏదైనాసరే—చెప్పు. నా ప్రాణాలు ఇవ్వనా?—"

"అలా వద్దులే—కానీ నేను...."

"చెప్పినట్లు చేస్తాను!—"

రాజకుమారి లేచింది. మర నొక్కినట్లుగా బ్రహ్మచారీ లేచాడు. రాజకుమారి డ్రాయింగ్ రూంలోంచి కదలి మేడ మెట్లెక్కింది. బ్రహ్మచారి కూడా దీటోయే—

పిట్టగోడ దగ్గరకొచ్చి ఆగింది రాజకుమారి "ఏం చెప్పినా చేస్తావ్ కదూ?"

"నీమీద నా ప్రేమను చూపించుకొనేందుకు ఏదైనా సరే!—"

"అయితే ఈ మేడ మీదనుంచి కిందకు దూకు"

కోయదొర ఉపదేశం బ్రహ్మచారిలో బలాన్ని కలగజేసింది.

పిట్టగోడ ఎక్కి కిందకు దూకాడు.

రాజకుమారి దీర్ఘంగా నిట్టూర్చుకొని. అటు



గు(ర్రా)లు!

"కోరికలే గు(ర్రా)లయితే?" అడిగింది లలిత. ప్రియుడు బాబుని.

"సంతకు వెళ్ళాలి" అన్నాడు బాబు.

"దేనికి?" అంది లలిత

"గు(ర్రా)లను అమ్మాలిగా!" అన్నాడు బాబు ఠక్కున.

—కె. ఆనందరావు (రేపల్లె)

కేసి చూడలేక. ఆ దారుణ దృశ్యాన్ని ఊహి

కోవటం ఇష్టంలేక—మెట్లు దిగి డ్రాయిం

రూంలో టేప్‌రికార్డ్ ఆన్ చేసింది. ఉస్తా

'తబ్లా' ఖాన్‌గారు మృదంగం బద్దలు కొ

తున్నారు.

కళ్ళుమూసుకొని బ్రహ్మచారి గురిం

ఆలోచిస్తున్న రాజకుమారి ఏదో శబ్దం వి

తలెత్తింది—ఎదురుగా బ్రహ్మచారి!!

"నువ్వా?"—అంది ఆశ్చర్యంగా.

"అవును. ఇపుడు చేసుకొంటావా పెళ్ళి

అనడిగాడు బ్రహ్మచారి.

రాజకుమారి దిగాలుగా ముఖం పెట్టింది

"ఒక్కంతస్థు మేడ మీద నుంచి దూకావ్

రెండంతస్థుల మేడమీద నుంచి దూకగలవా

అనడిగింది

కోయదొర— సాహసం చేయరా, అన్నాడు

"ఊ" అన్నాడు బ్రహ్మచారి.

ఈసారి రాజకుమారి ఎదురింటి మే

ఎక్కింది. కూడా బ్రహ్మచారి. అరవై మెట్ల

తర్వాత బ్రహ్మచారిని దూకు అంది. దూకేసాడు

రాజకుమారి ఈసారి కిందకు చూసింది —

బ్రహ్మచారి అప్పటికే లేచి, మళ్ళీ మెట్లు ఎక్కు

తున్నాడు!— అంటే— ఈసారీ చెక్కుచెద

లేదన్న మాట!!

బ్రహ్మచారి రాగానే అంది మళ్ళీ—"రెండంత

స్థులు కాదు నాలుగంతస్థులు!"

"సై" అన్నాడు. "మళ్ళీ మళ్ళీ అడగకు

ఏకంగా ఐదంతస్థులమీద నుంచి దూకేస్తా!"

అన్నాడు బ్రహ్మచారి!

"సరే అలాగే కానీ!" అంది రాజకుమారి

బ్రహ్మచారి ఆరంతస్థుల పైనుంచి కిందకు


దూకి తలెత్తి చూశాడు పైన పూలమాలతో


రాజకుమారి ఉందానని?

—రాజకుమారి కళ్ళల్లో ఆశ్చర్యం!!

అవుట్!

—ఎస్. సాయికృష్ణప్రసాద్





## పిచ్చి ఉద్యోగం

"ఏరా! మీ వాడిప్పుడెక్కడ?" పదేళ్ళ తర్వాత కలిసిన పాత మిత్రుడు పాపారావుని అడిగాడు అప్పారావు.

"పిచ్చాసుపత్రిలో..." అన్నాడు పాపారావు.

"అయ్యో... అలాగా... ఎంత కాలమయింది చేరి?" అడిగాడు అప్పారావు.

"ఇంకా నాలుగు నెలు కాలేదు ఏదో నాలుగు రాళ్లు సంపాయించుకుని బ్రతుకుతున్నాడు." అన్నాడు పాపారావు.

(కొండేపూడి కొండేపూడి)

బ్రహ్మచారి మెట్లెక్కుతోంటే మెట్లు దిగుతూ రాజకుమారే ఎదురొచ్చింది—బ్రహ్మం ఆరంతస్థుల మేడమించి దూకినా నీకేగాయము కాలేదే? కారణం ఏమిటి? ఏమిటి నీచిట్కా? నాకు చెప్పవా?"

బ్రహ్మచారి- నవ్వాడు"నాది ప్రేమబలం!"

"అంటే?"—అనడిగింది రాజకుమారి మెట్లు దిగుతూ

రాజకుమారి వెంట బ్రహ్మచారీ — మెట్టు తర్వాత మెట్టు మెట్టు తర్వాత మెట్టు తర్వాత మెట్టు తర్వాత మెట్టు—ది....గు....తూ....

దిగుడు మెట్లమీద రెండో అంతస్థు చేరారు.

"నువ్వు నా ప్రశ్నకు జవాబు ఇవ్వలేదు!" అంది రాజకుమారి.

"నువ్వు ఇవ్వలేదుగా జవాబు?

"లేడీస్ ఫస్. నా ప్రశ్నకు నువ్వు జవాబు ఇయ్యి. నా ప్రశ్న చివర్న వేసిందయినా మొదట జవాబు నాకే రావాలి"

"సరే చెప్తా!— కోయదొర చెప్పాడు. సాహసం చేయరా బిడ్డా అని; అంతే!— నీ పేరు మనసులో ధ్యానించుకొని.... ఎంత సాహసమైనాసరే చెయ్యగలను నీకొసం నీ ప్రేమకోసం—చెప్పు పదంతస్థుల మేడమీద నుంచి దూకనా?—"

రాజకుమారి నవ్వింది—"వద్దులే కాని—ఒక వేళ నేను నిన్ను చేసుకోనంటే—?—"

"అంటావా?"

"అనేస్తే —?"

"అనేసావా?"

"ఆ—"

"అయితే ఇదుగో...." అంటూనే బ్రహ్మచారి మొదటి అంతస్థు పిటగోడమీద నుంచి కిందకు దూకాడు.

త్వరగా రాజకుమారి పిటగోడదాకా వెళ్ళి కిందకు వంగి చూసింది—

కింద—బ్రహ్మచారి — చేతులూ కాళ్ళూ బార్లా చాపుకొని నేలమీద తన ముద్ర వేసుకొంటున్నట్టు పడి ఉన్నాడు. నోటినుంచి రక్తం కారుతోంది—

రాజకుమారి తృప్తిగా గాలిపీల్చుకొని. కారిడారొంచి ఫోన్ అందుకొంది— "సన్నాసీ—మన ఇంటిముందు ఓకోయదొర ఉన్నాడు చూశావ్‌రా వాడికి నేను టేబిల్‌మీద పెట్టిన వంద రూపాయలు ఇచ్చి పంపు!" అని చెప్పి రిసీవర్ క్రేడిల్ మీద పెట్టకుండా హుక్స్ మరోసారి నొక్కి- ఏవో నెంబర్లో డయిల్ చేసి అవతలి నుంచి జవాబు రాగానే అంది— "హలో రాజా డియర్ ....:...."

✻

